# పేదలకు సంస్కరణల ఫలితాలు

నర్సీపట్నంరూరల్, డిసెంబరు 20 (న్యూస్ టుడే): సంస్కరణల ఫలితాలు పేదలకు అందుబాటులోకి తెస్తామని తెదేపా అధినేత చంద్రబాబునాయుడు చెప్పారు. గురువారం సాయంత్రం రోడ్‌షోలో భాగంగా ఆయన నర్సీపట్నం మండలం పెదబొడ్డేపల్లి, చెట్టుపల్లి గ్రామాల్లో మాట్లాడుతూ కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ ప్రభుత్వఆదాయాలు పెరిగినప్పటికీ ఇవి పేదలకు దక్కడం లేదన్నారు. రూ.1150 కోట్ల ఇందిరమ్మ పథకం అవినీతి మయమని ఆరోపించారు. కొంత మంది కాంగ్రెస్ కార్యకర్తలు అయిదేసి ఇళ్లని పొందారని, ఇళ్లు కట్టకుండానే బిల్లులు పొందారని చెప్పారు. తాను అధికారానికి వస్తే సహకార రుణాలు 25పైసల వడ్డీకే ఇస్తామని, పేదలైతే 10పైసలకే ఇవ్వాలని యోచిస్తున్నామన్నారు.



పెదబొడ్డేపల్లిలో వీధి లైట్ వెలుగులో ప్రసంగిస్తున్న చంద్రబాబు

శాసనసభ్యుడు అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ చంద్రబాబు పాలనలో నియోజకవర్గాన్ని విద్యల నిలయంగా అభివృద్ధి చేశామని, అన్ని ప్రాంతాలకు రోడ్లేశామని చెప్పారు. తెదేపా ప్రభుత్వం వైద్యకళాశాల ఏర్పాటుకు అనుమతి ఇచ్చినప్పటికీ ఇప్పటి కాంగ్రెస్‌ప్రభుత్వం దానిపై చర్య తీసుకోవడంలేదని ఆరోపించారు. సుబ్బారాయుడుపాలెం వద్ద తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు చింతకాయల సన్యాసిపాత్రుడు, నాయకులు బోళెం వెంకటరమణమూర్తి, జడ్పీటీసీ సభ్యుడు అధికారి బలరామ్మూర్తి ఘనంగా స్వాగతం పలికారు.